విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో

పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181

8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల మంగళవారం 31 డిసెంబర్ 2024 పేజీలు : 7 వేల : 2.00


# రేవంత్ సర్కార్ న్యూయర్ గిఫ్ట్

## కొత్త ఏడాదిలో సరికొత్త నిర్ణయాలు




**మన వార్త** కొత్త ఏడాదిలో సరికొత్త నిర్ణయాలు, ప్రకటనలో ప్రజలకు అనేక శుభవార్తలు అందించనుంది తెలంగాణ ప్రభుత్వం. జనవరిలో అనేక నిర్ణయాలు తీసుకోనుంది తెలంగాణ ప్రభుత్వం.ఇందులో ప్రధానంగా కుల గణన సర్వే రిపోర్ట్ ను ప్రభుత్వం రిలీజ్ చేయనున్నది. దాంతోపాటు స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనున్నది. అలాగే, ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన వన్ మ్యాన్ కమిషన్ కూడా వచ్చే నెలలోనే రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సమర్పించనున్నది.కుల గణనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 97 శాతం మేర వివరాలు సేకరించినట్టు తెలుస్తోంది. ఈ డేటా మొత్తం డిజిటలైజేషన్ చేశారు. ఇప్పుడు రిపోర్ట్ తయారు చేస్తున్నారు. అన్ని వివరాలు కాకుండా.. అవసరమైన వాటిని ప్రభుత్వం బయట పెట్టనున్నది. ఇక బీసీ డెడికేటెడ్ కమిషన్‌కుకు కూడా ఎంత వరకు సమాచారం అవసరం పడుతుందో అంతే ఇవ్వనున్నారు. ఆ తర్వాతే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత రానున్నది.ఇదిలా ఉంటే ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు తగ్గట్టుగా రాష్ట్ర ప్రభుత్వం వన్ మ్యాన్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఎస్సీ వర్గీకరణ చేపట్టి.. ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు కేటాయించనున్నారు. ఈ రిపోర్ట్ వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకారం కొత్తగా నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు రెడీగా ఉన్నాయి. జనవరిలో ప్రక్రియ పూర్తయితే ఫిబ్రవరి నెల మొదటి వారంలోనైనా ఇచ్చే చాన్స్ ఉందని అంటున్నారు.కొంత కాలంగా నానుతూ వస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటివి కూడా జనవరిలోనే మొదలు కానున్నాయి. రైతుభరోసా కింద పెట్టుబడి సాయం సంక్రాంతి తర్వాత ఇవ్వనున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రజాపాలన దరఖాస్తుల వడపోత నడుస్తున్నది. అందులో నుంచి అర్హుల్లో మొదటి విడత లబ్ధిదారుల లిస్ట్ ను రిలీజ్ చేయనున్నారు. పండగ తర్వాత వచ్చే మంచి రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోయాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. వీటితోపాటు కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కూడా వచ్చే నెలలోనే మొదలుపెట్టనున్నారు. వీటన్నింటికి సంబంధించి త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నట్టు తెలిసింది.

# మాంజా దారం తగిలి నలుగురికి గాయాలు..




**మన వార్త** మాంజా దారం తగిలి నలుగురికి తీవ్రగాయాలైన ఘటన జనగామ జిల్లాలో చోటు చేసుకుంది. బచ్చన్నపేటకు చెందిన శేషత్వం సనత్ కుమార్‌తన ఫ్రెండ్స్ సాయికుమార్, సాయిరాంతో కలిసి ఆదివారం బైక్ పై జనగామజిల్లా కేంద్రంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై నుంచి వెళు తున్నారు.సమీపంలో ఓ వ్యక్తి మాంజా దారంతో పతంగి ఎగుర వేస్తుండగా అది ప్రమాదవశాత్తు వీరి గొంతులకు చుట్టుకుంది. దీంతో వారికి తీవ్ర గాయాలై రక్తస్రావం అయింది. వెంటనే స్థానికులు జిల్లా హాస్పిటల్‌కు తరలించడంతో ట్రీట్‌మెంట్‌చేసి పంపించారు. దంపతులు తమ కొడుకుతో బైక్ పై అదే బ్రిడ్జిపై నుంచి వెళ్తుండగా మాంజా దారం తగిలి బాలుడి గొంతుకు తీవ్ర గాయాలు అయ్యాయి. అతడిని కూడా జిల్లా హాస్పిటల్‌లో చేర్పించగా ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంహెచ్‌కు తరలించారు. పతంగులకు మాంజా దారం వాడడం నిషేధమైనప్పటికి అక్రమంగా వ్యాపారులు విక్రయాలు చేస్తున్నారు. నెహ్రూ పార్క్, రైల్వే స్టేషన్‌రోడ్‌లోని షాపుల్లో మాంజా దారం ఇష్టానుసారంగా విక్రయిస్తుండడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

# కాసులకు కక్కుర్తిపడి బెట్టింగు యాప్ మాయలో పడకండి..



**మన వార్త** ఆన్‌లైన్ బెట్టింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. కాసులకు కక్కుర్తి పడి ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటున్న బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేయొద్దని సూచించారు.సోషల్ మీడియాలో వచ్చే వీడియోలను నమ్మి జీవితాలను నాశనం చేసుకోవద్దని కోరారు.రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని.. ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో విడుదల చేసే వీడియోల వల్ల అమాయకులు ఆన్ లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలవుతున్నారు. బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇలాంటి వాటిపై యువత అప్రమత్తంగా ఉండాలని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మీ స్వలాభం కోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసం... సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివి. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థదాయకమైదని యువత గుర్తించాలన్నారు. స్వార్థ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి.. చాపకింద నీరులా సామాజిక సంక్షోభాన్ని సృష్టిస్తున్న ఆన్ లైన్ బెట్టింగ్ మాయలో పడకండి. ఇలాంటి సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండండని సజ్జనార్ ట్విట్టర్ వేదికగా కోరారు.

### తెలంగాణలో ఆరు డేటా కేంద్రాలను

# ఏర్పాటు చేయనున్న మైక్రోసాఫ్ట్



**మన వార్త** మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం ముగిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో తొలిసారి మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యనాదెళ్ల భేటీ అయ్యారు.స్కిల్ యూనివర్సిటీ, ఎఐ క్లౌడ్ కంప్యూటింగ్‌పై చర్చ జరిగింది. తెలంగాణలో 6 డేటా కేంద్రాలను ఏర్పాటు చేయనున్న మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. ఆరు డేటా సెంటర్లకు రూ.32 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. డేటా సెంటర్ల పనులు 70 శాతం పూర్తయ్యాయని మైక్రోసాఫ్ట్ వెల్లడించింది. మరిన్ని పెట్టుబడులు పెట్టాలని సత్య నాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, సిఎస్ శాంతకుమారి పాల్గొన్నారు.

# కాకతీయ కెనాల్ లోకి దూసుకెళ్లిన క్రేన్




శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కెనాల్ కాకతీయ కెనాల్ లో ఆదివారం అదుపుతప్పి భారీ క్రెయిన్ దూసుకెళ్లింది. ప్రాజెక్టు వరద గేట్ల మరమ్మతుల కోసం వాడుతున్న భారీ క్రెయిన్ కిందకు వస్తున్న క్రమంలో దిగువనున్న కాకతీయ కాలువలోకి ఒక్కసారిగా అదుపుతప్పి నీట మునిగింది.అప్రమత్తమైన క్రేన్ ఆపరేటర్ బయటికి దూకడంతో ప్రాణాపాయం తప్పింది. కెనాల్ లో మునిగిన క్రేన్ ను మరో క్రేన్ సాయంతో బయటికి తీశారు.గతంలో ఇదే ప్రదేశంలో కారు దూసుకెళ్లి ఒరిస్సా కు చెందిన వారితో పాటు బాల్కొండ కు చెందిన తండ్రీ, కూతురు నీటిలో మునిగి మృతి చెందారు. ప్రాజెక్టు పై నుంచి వచ్చే వెహికిల్స్ ఏమాత్రం అప్రమత్తం లేకపోయినా కింద ఉన్న కెనాల్ లో మునిగిపోవాల్సిందే. కెనాల్ కు సైడ్ వాల్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు చెబుతున్నారు. ఇరిగేషన్ ఆఫీసర్లు కెనాల్ కు ఇరువైపులా గోడ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

# బోరుబావిలో పడిన బాలుడి మృతి




**మన వార్త** మధ్యప్రదేశ్ గుణ జిల్లాలో140 అడుగుల బోరుబావిలో పడిన 10 ఏండ్ల బాలుడు చనిపోయాడు. రెస్క్యూ సిబ్బంది 16 గంటలు శ్రమించి బాలుడిని బయటికి తీశారు.అపస్మారక స్థితిలో ఉన్న అతడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. గుణ జిల్లాలోని పిప్లియా గ్రామంలో శనివారం సాయంత్రం సుమిత్ మీనా అనే బాలుడు ఆడుకుంటూ పక్కనే ఉన్న 140 అడుగుల లోతున్న బోరుబావిలో పడిపోయాడు. కుటుంబ సభ్యుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు పక్కనే గొయ్యి తవ్వి బాలుడిని బయటకు తెచ్చారు. అపస్మారక స్థితిలో ఉన్న బాలుడిని ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయాడని వైద్యులు తెలిపారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


# సిటీలో ట్రాఫిక్ డ్యూటీల్లోకి ట్రాన్స్ జెండర్లు




హైదరాబాద్ సిటీలో పెరిగిన ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకుని.. ట్రాన్స్ జెండర్లను ట్రాఫిక్ డ్యూటీల్లో భాగం చెయ్యాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. అందులో భాగంగా పోలీసు అధికారులు ఆసక్తి కలిగిన 44 మంది ట్రాన్స్ జెండర్లను పిలిపించి.. నవంబర్ లో 20 రోజులపాటు ట్రాఫిక్ నిబంధనలపై ట్రైనింగ్ ఇచ్చారు. రాత పరీక్షలు, ఈవెంట్స్ కండక్ట్ చేసి.. 39 మందిని ఫైనల్ చేశారు. వారికి ఈ నెల 23న ట్రాఫిక్ అసిస్టెంట్లుగా అపాయింట్మెంట్ లెటర్లు అందించారు.హైదరాబాద్ సిటీలోని ప్రతీ పోలీసు స్టేషన్ కు ఇద్దరి చొప్పున డ్యూటీలు కేటాయించారు. వారంతా.. 24వ తేదీ నుంచి డ్యూటీల్లో జాయిన్ అయ్యి.. ట్రాఫిక్ పోలీసులతో తామేమీ తక్కువ కాదన్న రీతిలో సేవలందిస్తున్నారు. "థర్డ్ జెండర్ గా.. సమాజంలో వివిధ రకాల అవమానాలు, ఇబ్బందులకు గురయ్యాం. ఫ్యామిలీలో, చుట్టాల్లో చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నాం.. కానీ, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో గర్వంగా ఉద్యోగం చేస్తున్నాం. మేం చదివిన చదువు, సాధించిన సర్టిఫికెట్లు ఎందుకూ పనికిరావు అనుకున్న సమయంలో ఇలాంటి ఉద్యోగం ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది' అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ



**గజ్వేల్ డిసెంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ చేతుల మీదుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టవల్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా అమావాస్య రోజున ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం వద్ద లయన్ దొంతుల సత్యనారాయణ సౌజన్యంతో టవల్స్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేసి..



**-దరఖాస్తులు తీసుకున్న కలెక్టర్ సందీప్ కుమార్..**

**వేములవాడ, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఆర్జీలను ఆయా శాఖల అధికారులకు అందజేసి, సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తులు. రెవెన్యూ శాఖకు 56, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి 26, ఎస్పీకి 7, ఎస్ డీ సీ, జిల్లా సంక్షేమ అధికారి కి ఐదు చొప్పున, విద్యా శాఖకు 4, ఉపాధి కల్పన శాఖకు 3, జిల్లా పంచాయతీ అధికారి, హండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, సర్వే, వ్యవసాయ శాఖ, ఎంపీడీఓ ఎల్లారెడ్డి పేటకు రెండు చొప్పున, ఎంపీడీవో కొనరావుపేట, వీర్ణపల్లి, వేములవాడ రూరల్, ముస్తాబాద్, గంభిరావుపేట చందుర్తి, డీఎం డబ్ల్యూఓ, ఎల్ డిఎం, ఈఓ వేములవాడ టెంపుల్, లేబర్ ఆఫీసర్, ఇరిగేషన్, ఎంబీ ఇంట్ర, ఏరియా ఆసుపత్రి, ఎస్సీ కార్పొరేషన్,సెస్, అటవీ శాఖకు ఒకటి చొప్పున వచ్చాయి. ఇక్కడ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి యువజన సంఘం తంగళ్ళపల్లి లొ మండల కమిటీ నియామకం



**వేములవాడ, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):** జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ తంగళ్ళపల్లి లొ మండల కమిటీని నియమించారు. తంగళ్ళపల్లి మండలం అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎగుర్ల ప్రశాంత్, మండల అధ్యక్షునిగా రాళ్ల పేట గ్రామానికి చెందిన ఘనది కిషన్, ఉపాధ్యక్షునిగా మండపల్లి గ్రామానికి చెందిన అమరగుండ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా రామన్నపల్లి గ్రామానికి చెందిన మేడుదుల గంగరాజు, కార్యదర్శిగా గోపాల్ రావు పెల్లి గ్రామానికి చెందిన రంగు మని కుమార్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం




**బోయిన్పల్లి డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం ఆశయాలతో కూడిన జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అన్నారు ఎస్ఎఫ్ఐ స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తుందని అన్నారు. 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయాలన్నారు లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కాలేజ్ కమిటీ బుర్ర ఉదయ్ ,దీప్తి, హర్షిత, కావ్య, అక్షయ, సాయి శృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం



**-మందమర్రి సర్కిల్ పరిధిలో డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు...**

**-నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..**

**-మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి...**

**మంచిర్యాల్ డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి ఎల్. మహేష్ )** సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ మందమర్రి,కాశీపేట, రామకృష్ణపూర్, దేవాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31రోజున పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని,నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డి జే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలీసుల సూచనలు నిబంధనలు. డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డీజే లు నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని సిఐ ప్రజలకు సూచించారు.

### భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా

## సుజాతనగర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టి నిరసన కార్యక్రమం చేశారు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 మన వార్తా (ప్రతినిధి)** ఈ యొక్క నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ గారు మాట్లాడుతూ 75 వేల భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ అవమానపరుస్తూ ప్రధానమంత్రి మోడీ 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పి ప్రగల్ బాలు పలికాలని అందులో భాగంగానే మనువాద సంస్కృతిని పెంచి పోషించేందుకు కుట్టలో భాగంగానే భాగంగానే ఈ యొక్క వాక్యాలను వెనుక తీసుకోవాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషాను కేంద్ర మంత్రివర్గ నుంచి బర్తరఫ్ చేయాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి భారతదేశానికి జరిగిన అవమానంగా భావించి ప్రజాస్వామ్య వాదులందరు దీని ఖండించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్. సిపిఎం నాయకులు చప్పిడి వెంకటేశ్వర్లు గారు బచ్చలకూర శ్రీనివాస్ నల్లగొపు పుల్లయ్య. భూక్య శంకర్ బాలు వెంకటేశ్వర్లు బాణోత్ జ్యోతిరాం. చింతల శ్రీనివాసరావు సట్టు తిరుపాలు. కొంపెల్లి అయిలయ్య.మద్దెల ప్రసాద్. సిరిగిరి మురళి సిరిగిరి భాస్కర్ .సట్టు వెంకటరాజు. కాశి శ్రీనివాస్ రెడ్డి జక్కుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శీను



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 మనవార్త ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దరఖాస్తు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదా ప్రజలందరికీ ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని అదేవిధంగా ప్రజాపాలన దరఖాస్తులు కొంతమంది కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శి మున్సిపాలిటీలో కూడా కొంతమంది దరఖాస్తులు ఇవ్వలేదు ఇవ్వనటువంటి దరఖాస్తులను మరల తీసుకోవాలనిఅవకాశం కల్పించాలని సంవత్సరకాలం పూర్తి అయిన ఆరోగ్యానికి పథకాలను అమలులో భాగంగా ప్రజా పాలన కింద అర్హులైన వారి నుండి వారి నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసింది చాలామంది దరఖాస్తుదారులకు పేద మధ్యతరగతి కుటుంబాలకు సంక్షేమ ఆర్ గ్యారంటీలు పథకం అందడం లేదు అట్లాంటి దరఖాస్తుదారులను గుర్తించి వారందరికీ ఆరోగ్యారంటీల పథకాల అందించాలని బిసి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శీనుకోరినారు.

# కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి



**-దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి..**

**-మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్..**

**బోయిన్పల్లి డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రం లో అంబేద్కర్ వాదులను కలుపుకొనిసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు మాట్లాడి పార్లమెంట్ సాక్షిగా అవమానించారని ఎగతాళి చేసి అహంకారపూరితంగా మాట్లాడటానికి అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు ఖండిస్తున్నారు. అమిత్ షా, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగా పార్లమెంట్లో కూర్చున్నారని మంత్రి పదవి అనుభవిస్తున్నారని అది మర్చిపోయి ఇలా మాట్లాడిన సిగ్గుచేటు. అంబేద్కర్ అంబేద్కర్ అంటూ పదేపదే అతని పేరు స్మరించుకుంటారు దానికి బదులు ఏదో ఒక హిందూ దేవుని స్మరించుకుంటే నీకు ఏడు జన్మల స్వర్గం దక్కుతుంది అనటం సిగ్గుచేటని అలాగే మాటిమాటికి వీళ్ళకి అంబేద్కర్ పేరు ఎత్తడం ఫ్యాషన్ అయిపోయిందని ఎగతాళిగా మాట్లాడటం ప్రజాస్వామ్యవాదు లు జీర్ణించుకోలేకపోతున్నారు. బిజెపి మనువాద మతోన్మాద సిద్ధాంతానికి ఈ వాక్యాలు నిలువెత్తు నిదర్శనం అని ప్రజల భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మళ్ళీ మాట్లాడితే పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యవాదులు దేశవ్యాప్తంగా నిరసన వ్యక్తం చేసి తెలియజేస్తారని సందర్భంగా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, మరి యు అంబేద్కర్ వాదులు ఎడపల్లి బాబు, బొజ్జ శీను, బొడ్డు రాజలింగం, పెగ్గర్ల నరేష్, రెడ్డివేని కనకయ్య, బొడ్డు పరశురాం, కట్ట దుర్గయ్య, బూరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న బీసీ కుల చేతి వృత్తులకు చేయూత నివ్వాలి..




**వేములవాడ డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)** తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు చెందిన కులచేతి వృత్తులు రోజు ,రోజుకు అంతరించి పోతున్నందున ,బీసీ కులాల జీవనోపాధి చాల కష్టంగా మారుచుండెను అని,బీసీ కులాల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలవారికి ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి,అట్టి కార్పొరేషన్లకు తగిన నిధులు కేటాయించాలని ఈ రోజు వేములవాడ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం కార్యాలయం లో జరిగిన ముఖ్యుల సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు. బీసీ ల సంక్షేమం కొరకు గత ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగిస్తూ,ఇటీవల బీసీ కమీషన్ జిల్లాల వారీగా పర్యటించిన సందర్భంగా,బీసీ సంఘాల వారు ఇచ్చిన వినతి పత్రాలను పరిశీలించి వాటన్నింటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య కోరారు. బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని,బీసీలు సీట్లు అడిగే స్థాయి నుండి,సీట్లు ఇచ్చే స్థాయికి ఎదుగాలని దేవయ్య అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు చేసిన వాగ్దానాలను అమలుచేయాలని ,రాష్ట్ర జనాభాలో 50 శాతం పైబడిన బీసీ కులాలను విస్మరించవద్దని,బీసీ జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తానన్న విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని,స్పష్టత ఇచ్చిన తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు. నూతన సంవత్సరములో బీసీలకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పలు శుభవార్తలు తెలియజేయాలని,తెలియజేస్తారని ఆశిస్తూ,పలువురికి బీసీ సాధికారిత సంఘం పక్షాన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘ కార్యాలయ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరకు సంఘ నేతలు ధన్యవాదాలను తెలిపారు. సమావేశంలో తూపుకారి సత్తయ్య పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు మరియు ఇల్లందుల వెంకటేష్ బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీల నియామకం..



**ఇల్లంతకుంట డిసెంబర్: 30 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని గాలిపల్లి గ్రామంలో బీజేపీ మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్,ఎన్నికల అధికారి గుజ్జు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బూత్ అధ్యక్షులుగా కోమటిరెడ్డి శ్రీనివాస్,సుధగోని శ్రీకాంత్,మంత్రి అరుణ్, వీరి ముగ్గురిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బిజెపి పార్టీ సభ్యులకు పార్టీ పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ బూతులో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ ప్రముఖ భూమల్ల అనిల్ సీనియర్ నాయకులు సుధాగొని నారాయణ గౌడ్,ఎంద్ర నారాయణ,బద్దం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా సత్వర న్యాయం



**మహబూబ్ నగర్. డిసెంబర్ 30. మన వార్త ప్రతినిధి :**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్ఐ, సిఐ మరియు డీఎస్పీ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. సోమవారం మొత్తం 11 దరఖాస్తులు వచ్చాయి, ప్రజలు నిర్భయంగా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలియజేశారు.

# అబాకస్ పోటీలలో వాణి నికేతన్ విద్యార్థుల ప్రతిభ



**-రాష్ట్రస్థాయి పోటిలకు ఎంపికైన రక్షిత్ రెడ్డి...**

**ఇల్లంతకుంట డిసెంబర్: 30 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్ విద్యార్థులు అబాకస్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కరీంనగర్ లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో జరిగిన జోనల్ స్థాయి పోటీలలో బొమ్మకంటి రక్షిత్ రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తీగల అవంతిక,మామిడి అరవింద్,కూనబోయిన అద్వైత్,పిల్లి జాహ్నవిలు తమ తమ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరచి బహుమతులు అందుకున్నారు. హాసిత్,అమూల్య,వాత్సల్య,సల్మాన్,సహస్ర,అనురాగ్ రెడ్డి,శ్రీనిత,సమన్విత శ్రీ,సాత్విక,ఆరుష్,అర్జున్,అద్విత్,అయేషా తస్లీమ్, మనుష్ లు ప్రశంసా పత్రాలు పొందారు. పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ శ్రీనిధి,అబాకస్ ఉపాధ్యాయులు తీగల రమేష్,మామిండ్ల రాజు,కొడిముంజ సుమంగళి,ఈదుల రాజులతోపాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# వాణి నీకేతన్ ఉపాధ్యాయుడికి నంది అవార్డు



**ఇల్లంతకుంట డిసెంబర్: 30 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట గ్రామానికి చెందిన తునికి తిరుపతి మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్లో తెలుగు పండితునిగా బోధిస్తూ కళా రంగంపై మక్కువతో ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అధైర్య పడకుండా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో జరుగుతున్నటువంటి సాహితీ సమావేశాల్లో పాల్గొని చక్కని కవితలు కథలు ఏకపాత్రాభినయాలతో కవుల మనసులను గెలుస్తూ వస్తున్నారు. రాసినటువంటి కవితలు కథలను మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారికి పంపించగా. పంపించినటువంటి కవితలను కథలను సంస్థ వారు క్షుణంగా పరిశీలించి నంది అవార్డుకు ఎంపిక చేశారు. ఆదివారం రోజున హైదరాబాద్ బిర్లా సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన సాహిత్య వేదికపై మండల కేంద్రంలో గల వాణినికేతన్ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నటువంటి ముస్కాన్ పేట గ్రామానికి చెందిన తునికి తిరుపతి,మెగా హెల్పింగ్ ఫౌండేషన్ అధ్యక్షురాలు శిరీష రెడ్డి,జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్,షట్కర్ సినీ నటులు పృథ్వీరాజ్ చేతుల మీదుగా తిరుపతికి నంది అవార్డు అందించారు. నంది అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని సాహిత్యం పై మరింత పట్టు సాధించి మరెన్నో విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సహకరిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ శ్రీ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రిన్సిపాల్ శ్రీనిధి మేడమ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న నాకు ప్రభుత్వాలు సహకరించాలని కోరుకుంటూ తెలియజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు వారంలోగా పరిష్కారం కావాలి



**-అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు...**

**ములుగు డిసెంబర్ 30 మనవార్త**

ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులు వారంలోగా పరిష్కారం కావాలని అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 50 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు రాగా రెవిన్యూ శాఖలో 13, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్లు 03, జిల్లా ఉపాధి కల్పన అధికారి 03, ఇతరములు 24 దరఖాస్తులు వచ్చినవని వారు తెలిపారు. ప్రజావాణి కి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన 2 ఎకరాల భూమి ప్రభుత్వానికి అప్పగింత జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-ప్రభుత్వ భూమిని తిరిగి ప్రభుత్వానికి అప్పగించిన లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ...**

**-ప్రభుత్వ భూమి అప్పగింత పై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ..**

**వేములవాడ, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

జిల్లాలో ఆక్రమణకు గురైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ తిరిగి ప్రభుత్వానికే అప్పగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహాజాన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ 2018 సంవత్సరంలో తాడూరు గ్రామ సర్వే నెంబర్ 545/1/1/3/1 లో గల 2 ఎకరాల భూమి ప్రభుత్వం తనకు కేటాయించిందని, 2 ఎకరాల భూమిని మాజీ సర్పంచ్ పద్మ ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ది పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాత్రికేయులు తదితరులు ఉన్నారు.

# గంభీరావుపేట మండల అభివృద్ధి కోసం నిధులు విడుదల



**గంభీరావుపేట డిసెంబర్ 29 మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ అధ్వర్యంలో పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించారు ఇ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ ఏలుబడిలో అభివృద్ధి నోచుకోని గంభీరావుపేట మండలం తో పాటు పరిసర గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీ లతొ పాటు యల్ఒసిలు సీఎంఆర్ఎఫ్ రుపంలో నిరుపేదలకు అండగా ఉంటు అనేక పలు సక్షేమాలు పథకాలు ప్రజలకు చేరవేస్తూ మరియు పలు గ్రామాల్లో సిసి రోడ్లు మరియు ఇతర అభివృద్ధి కోసం అక్షరాల (4,70,00000/-) నాలుగు కోట్ల డెబ్బది లక్షల రూపాయలు గంబీరావుపెట కేంద్రం తొ పాటు పరిసర గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రభుత్వ విప్ వేములవాడ శాశన సభ్యులు ఆది శ్రీనివాస్ కి మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు అదినాయకులకు మండల పార్టీ శ్రేణుల మరియు అన్ని గ్రామాల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ హమీద్ హర్షం వ్యక్తం చేశారు, ఇట్టి కార్యక్రమంలో హమీద్ తో పాటు పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి (గౌరి) శంకర్ ఎయంసి డైరెక్టర్లు ఎడభోయన ప్రభాకర్ గెరుగంటి రాజనర్సు భూక్యా విఠల్ ప్యాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి నర్సింహారెడ్డి ,ఇరిగి పర్శరాములు, అక్కపెల్లి బాలయ్య,భూమరాజం, పిట్ల వెంకటి, లక్ష్మినారాయణ గౌడ్, జంగం రాజులు, బంగ్లా రాజాగౌడ్, ప్రసాద్, యెశాల వెంకటి, ఎలుక రాజు , బంటు ప్రసాద్, యండి యదుల్లా, రాజశేఖర్, మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ జోన్-7 డీఐజీ ఆఫీస్ వార్షిక తనిఖీ నిర్వహించిన మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ ఐపీఎస్



**మహబూబ్ నగర్. డిసెంబర్ .30. మన వార్త ప్రతినిధి :**

జోగులాంబ జోన్-7 డీఐజీ కార్యాలయంలో వార్షిక తనిఖీలను మల్టీ జోన్-2 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) సత్యనారాయణ, ఐపీఎస్ సోమవారం నిర్వహించారు. ఈ తనిఖీలలో కార్యాలయ రికార్డులను సమగ్రంగా పరిశీలించి, అనుసరించవలసిన విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ, జోగులాంబ జోన్‌లో (5 జిల్లాల) పనితీరును విశ్లేషించగా, 2024లో మొత్తం 16,833 కేసులు నమోదు కాగా, వీటిలో 3,784 కేసులు పరిశీలనలో ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లాలో అత్యధికంగా 5896 కేసులు నమోదు కాగా, నాగర్ కర్నూలు జిల్లాలో 3770 కేసులు, వనపర్తి జిల్లాలో 3538 కేసులు, గద్వాల్ జిల్లాలో 2419 కేసులు, నారాయణపేట జిల్లాలో అత్యల్పంగా 2210 కేసులు, మర్డర్స్ 84 అటెంప్ట్ మర్డర్స్ 78, తెఫ్ట్ (దొంగతనాలు) -1608, ప్రాపర్టీ లాస్ 11,10,83,316/- కాగా 3,42,37,750/- రికవరీ చెయ్యబడింది, రికవరీ పర్సంటేజ్ 30.82% అయ్యింది, కిడ్నాప్ లు 202, రెప్ లు 315, చీటింగ్ 779, రోడ్ ఆక్సిడెంట్స్ 1559 నమోదు అయ్యాయి. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడం చాలా ముఖ్యం అని , రికార్డుల నిర్వహణలో సరైన విధానాలు పాటించడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, ఇది బాధ్యతాయుత పరిపాలనకు దోహదం చేస్తుంది, అని వివరించారు. ఉద్యోగులు తమ విధుల పట్ల నిబద్ధత చూపించాలి. రికార్డుల నిర్వహణలో జాగ్రత్తగా వ్యవహరించాలి. ముఖ్యమైన రికార్డులను డిజిటలైజేషన్ చేసి భద్రంగా వుంచడం అవసరం అని తెలిపారు. కార్యక్రమంలో జోన్-7 డీఐజీ ఎల్.ఎస్. చౌహన్, ఐపీఎస్ , మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అవోపా యూనిట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం....



**వేములవాడ డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని ఆదివారం రోజున స్థానిక శ్రీ రాజరాజేశ్వర ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం వేములవాడ యందు అవోపా వేములవాడ యూనిట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. యూనిట్ అధ్యక్షులుగా వంగళ మహేశ్ ప్రధాన కార్యదర్శిగా ఆమెటి శ్రీనివాస్ కోశాధికారిగా డాక్టర్ మద్ది సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్,తాటికొండ పవన్ కుమార్,గుండ శ్రీకాంత్, గజవాడ శ్రీనివాస్, పాత సావిత్రి మరియు కార్యదర్శులు,సంయుక్త కార్యదర్శు లు,ఈ సి మెంబర్స్ చే కరీంనగర్ జోన్ ఆవోపా చైర్మన్ శ్రీ జంద్యం మధుకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వంగళ మహేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి అవకాశం ఇచ్చినటువంటి ప్రాథమిక సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత రెండు సంవత్సరాల కాలంలో సభ్యుల , దాతల సహకారంతో మూడు లక్షల రూపాయల విలువైన వస్తు సామాగ్రిని నోట్ బుక్స్ ను అందించినట్లు తెలిపారు. ఇకముందు వేములవాడ లోని నిరుపేద లైన ఆర్యవైశ్యులకు విద్యా, వైద్య, వివాహ నిమిత్తం పదివేల రూపాయల వరకు అవోపా వేములవాడ యూనిట్ పక్షాన ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు గరిపల్లి ప్రభాకర్, కోశాధికారి గంప లక్ష్మీనారాయణ,సంయుక్త కార్యదర్శి నరాల శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, నగుబోతు రవీందర్, చీకొటి మదన్మోహన్,జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేషుని శ్రీనివాస్ , పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు సిద్దం శెట్టి వేణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధైత కుమార్ జిల్లా యువజన సంఘం అధ్యక్షులు అయిత వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దైత శ్రీలత, మరియు వివిధ వైశ్య సంఘాల బాధ్యులు మరియు వంద మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 13.75 లక్షల విలువగల 6 ఎల్వోసిలు మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు కి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు,ఎల్ఓసి లబ్ధిదారులు వీరే,రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన పి. సంతోష్ కు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ. 3 లక్షలు పి.పోచవ్వ కు 3 లక్షలు, జి.రాజయ్య 1 లక్ష 75 వెలు, కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన వి.శ్రీనివాస్ కు 2 లక్ష 50 వేలు,తంగలపల్లి మండల కేంద్రనికి చెందిన పి.కృష్ణ కు 1 లక్ష , తాడురు గ్రామానికి చెందిన బి.శిరీష కు 2,50,000 రూపాయలు మంజూరి చేయించారు. కాగ అత్యవసర చికిత్స నిమిత్తం డబ్బులు మంజూరు చేపించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు.

# నకిలీ రిపోర్టర్ల పై చర్యలు తీసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి జక్కుల నంవత్ కుమార్)**

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కి కొత్తగూడెం జర్నలిస్టుల వినతి..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రిపోర్టర్లమంటూ చలామణి అవుతున్న నకిలీలపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కి కొత్తగూడెం జర్నలిస్టులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు ఇతర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు యూట్యూబ్, పిడిఎఫ్,నాన్ రికగ్నైజ్డ్ పత్రికలు వంటి సామాజిక మాధ్యమాలను అడ్డుపెట్టుకొని రిపోర్టర్లంటూ మునుగు ధరించి తిరుగుతూ వ్యాపారస్తులు,కాంట్రాక్టర్లు,సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పట్ల దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు జిల్లా ఎస్పీని కోరారు. అదేవిధంగా జిల్లా ప్రెస్ క్లబ్ పేరుతో ఈ నకిలీ విలేకరులు వసూళ్ల పర్వానికి తెరలేపినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ.. ఇకపై నకిలీ రిపోర్టర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిజమైన జర్నలిస్టులు ఆధారపురితంగా అవినీతి,అక్రమాలపై వార్తా కథనాలు ప్రచురించి సమాజానికి మేలు చేసేవారని,కానీ కొందరు నకిలీ జర్నలిస్టుల వల్ల అసలైన జర్నలిస్టులకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇకపై ఎవరైనా అనుమతి లేని యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికల పేర్లతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఇమంది ఉదయ్ కుమార్,పండుగ రేశ్వంత్,చావా పాపారావు,దాట్ల రవీందర్ నరసింహారావు,ఉదయ్ కుమార్ తదితరులు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

**-జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31 రోజున విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు...**

**-నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..**

**-మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు...**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని,నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారులి. డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం,నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం. వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. ప్రభుత్వ,ప్రవేట్ ఆస్తులపై,రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం. పై అంక్షలను ఎవరైన అతిక్రమించినా,ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని,ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు

# బడ్డీ క్రీడాకారులకు డ్రెస్ కిట్టు అందజేసిన ప్రభుత్వ విప్..



**వేములవాడ, డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

సీఎం కప్ క్రీడలలో భాగంగా స్టేట్ కు సెలెక్ట్ అయిన రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డ్రేస్ కిట్టు అందజేశారు. ఎమ్మెల్యే కి కబడ్డీ క్రీడాకారులు మమ్ములను ప్రోత్సహిస్తూ డ్రెస్ కిట్టు అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# కే జి ఎఫ్ సి కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డు భజన్ మందిర్ రోడ్ లో గత రెండు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గుర్తించారు వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి ఒక ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేశారు అందరూ మహిళలు చాలా చక్కటి నాణ్యత ఉన్న మంచి తినే పదార్థాలు తయారు చేస్తున్నారు అతి తక్కువ రేట్లలో పట్టణంలోని ప్రజలు తప్పకుండా సందర్శించాలని విజ్ఞప్తి చేశారు రానున్న రోజుల్లో ఫుడ్ కోర్ట్ లో విక్రయించే తిరుబండరాలు రుచి నాణ్యత పెంచేలా మహిళా సంఘానికి వారికి శిక్షణ ఇప్పిస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు అందరూ మహిళలు ముందుకు రావాలి ఫుడ్ బిజినెస్ లో చొరవ తీసుకొని ముందుకెళ్లాలని కోరుతున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో మెప్మా పిడి మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిలర్ రుక్మేందర్ పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి



**హనుమకొండ జిల్లా డిసెంబర్30(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ వి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి రెవెన్యూ, తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు అర్జీలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజల నుండి వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 140 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వై. వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డీఆర్డీవో మేన శ్రీను, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దోబీ ఘాట్ మరియు నాయి బ్రాహ్మణ సంఘం భవనం పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి డిసెంబర్ 30 (మన వార్తా ప్రతినిధి)**

ఈరోజు బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కె పి హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఉన్న దోబిఘాట్ ని కూకట్ పల్లి నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ శ్రీ పగుడాల బాబురావు మరియు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోబిఘాట్ ను అత్యాధునిక హంగులతో మోడ్రన్ దోబిఘాట్ గా తీర్చిదిద్దేందుకు తలపెట్టిన పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని... నాయి బ్రాహ్మణ సంఘ భవనం అభివృద్ధి నిర్మాణ పనులను మరియు నాల (రిటైనింగ్ వాల్) ప్రహరీ గోడ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డిఈ శంకర్, ఏఈ శ్రీనివాస్ , రజక సంఘం సభ్యులు, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మా డబల్ బెడ్ రూమ్ లు మాకు ఇవ్వండి




**డిసెంబర్ 30మన వార్త ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా**

కల్వకుర్తి పట్టణంలో గత ప్రభుత్వంలో కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వటికీ కూడా లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ,గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా నిరుపేదలైన మాకు డ్రా ద్వారా ఇండ్ల కోసం ఎంపిక చేసినప్పటికీ తమకు ఇండ్లు కేటాయించా లేక పోతున్నారని వాపోయారు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఆ డ్రాలో పేరు పొందిన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం తమంత కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నామని, మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసిన లబ్ధిదారులు, ఈ ప్రభుత్వంలోనైనా రాజకీయం చేయకుండా నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించాలని వారు కోరారు.

# వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి

**-లక్షెట్టిపేట సబ్ ఇన్స్పెక్టర్ సతీష్...**

**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** రాత్రి తాగి బైకు నడపడం ,బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ ,బైకులను స్నేక్ డ్రైవింగ్ చెస్తూ,తోటి వారికీ ఇబ్బంది కలిగిస్తూ , అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై సతీష్ పేర్కొన్నారు. సోమవారం అయన పట్టణ, మండల ప్రజలకు డిసెంబర్ 31 రాత్రి ఎలా ఉండాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డీజేలు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించిన వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగ అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ, ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసు కావడంతో పాటు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నూతన సంత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమములో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటోలు పంపించిన, అసబ్య ఆడియోలు పంపిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలుంటాయ్యన్నారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించబడుతుందన్నారు. తల్లి దండ్రులు మీమీ పిల్లలతో కలిసి కుటుంబ సమేతముగా ఇళ్లలోనే వేడుక జరుపుకోవాలన్నారు. క్షణికా ఆవేశంలో తాత్కాలిగా ఆనందం కోసం చేసిన చర్యల వలన ప్రమాదము జరిగినా, అది మీ కుటుంబంలో తీరని నష్టం, పిల్లల భవిష్యత్తు నాశనం కావడం జరుగుతుందన్నారు. హ్యాపీ న్యూ ఇయర్ పేరుతో అపరిచిత వ్యక్తులు పెట్టె లింకులను ఎట్టి పరిస్థితుల్లో ఎవరు ఓపెన్ చేయకూడదని, అలా ఓపెన్ చేస్తే మీ ఫోన్ హాక్ అయి సైబర్ ఫ్రాడ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. మీ కుటుంబములో మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కొసం, అభివృద్ధికి ఉపయోగపడేలా, కొత్త ఆలోచనలతో, మంచి నిర్ణయాలతో మీ ఇల్లు, మీ గ్రామములలోని, పట్టణం లోని ప్రతి కుటుంబం ఈ నూతన సంత్సరములోనికి అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ న్నామన్నారు.

# ప్రజా సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలం నందన్ గౌడ్



**గజ్వేల్ డిసెంబర్ 30(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ప్రజా సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకుడు నందన్ గౌడ్ అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నందన్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతులను మోసం చేశారని, మహిళలకు నెల నెలా 2500 ఇస్తా అని, ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం, కౌలు రైతులకు భరోసా ఇలాంటి ఎన్నో పథకాలను ఎన్నికల సమయంలో 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మోసపుచ్చుతూ ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సంవత్సర పరిపాలన లో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలన కొనసాగించాలని అన్నారు.

# 31 సందర్భంగా బకెట్ బిర్యానీ ఆఫర్.....




**కొడిమ్యాల మండలం. డిసెంబర్ 30. ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కొడిమ్యాల మండలనికి చెందిన కైరా హరి ప్రకాష్ అనే యువకుడు, పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ, సరి కొత్త ఆఫర్ కొడిమ్యాల మండల ప్రజలకి బిర్యానీ తక్కువ ధరకే అందిస్తున్నాడు, మాములు సమయంలో 120 సింగిల్, 180 ఫుల్ ఉండగా, కొత్త సంవత్సరానికి 99 రూపాయలు ఈ ఆఫర్ వినియోగదారులకి అందిస్తూ మండల ప్రజలు వినియోగించు కోవాలని కోరారు. రూమల్ రోటీ 30 ఉండగా, కొత్త సంవత్సరం సందర్భంగా 15 రూపాయలు మాత్రమే ఉందని తెలిపారు.

# మెప్మా ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు



**హనుమకొండ జిల్లా డిసెంబర్30(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం స్టాల్ ను ఏర్పాటు చేశారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు తయారు చేసిన కాటన్ దుస్తులు, పచ్చళ్ళు,కాటన్ బ్యాగులు విక్రయించేందుకు ఏర్పాటు చేసిన స్టాల్ ను డీఆర్వో వై. వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు రజిత రాణి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లూరి శ్రీనివాస్ కు ఘన సన్మానం




**వేములవాడ డిసెంబర్ 30 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
ఎన్యూజేఐ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాజన్నసిరిసిల్ల జిల్లా టీఏస్టేయుూ జిల్లా అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఆదివారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాములు గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు నెరెళ్ల శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి పోతుగంటి వెంకటేష్ లు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.అలాగే విశ్వహిందూ పరిషత్ నాయకుడు గడప కిషోర్ రావు కొల్లూరి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యూజేఐ నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కొల్లూరి శ్రీనివాస్ గుప్తా ఎన్నిక కావడం హర్షణీయమని కొనియాడారు. ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో వరించాలని ఆకాంక్షించారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం మరింత పట్టుదలతో పని చేయాలని కోరుకున్నారు.అనంతరం వారికి కొల్లూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బ శ్రీనివాస్ గౌడ్, అంబాటి చంద్ర శేఖర్, అన్నారం సాగర్, విక్రమ్, వంశీలు ఉన్నారు.

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంఘీభావం




**-బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి...**
**ములుగు డిసెంబర్ 30 మనవార్త**
ములుగు నియోజకవర్గ కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి.గత 21 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చాలని చేస్తున్న దీక్ష పై ఇప్పటివరకు సిఎం గాని, మంత్రులు కానీ కనీసం స్పందించి, చర్చలకు పిలవకపోవరం దారుణం.పీసీసీ అధ్యక్షుడి హెూదాలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అవ్వగానే మరిచిన రేవంత్ రెడ్డి తీరు ఓడ దాటేదాక ఓడమల్లన్న ఒడ్డెక్కకా బోడ మల్లన్న అన్నట్టుంది.చాయ్ తాగేంత సమయంలో సమస్యను పరిష్కారం చేస్తామన్న సిఎం రేవంత్ రెడ్డి హామీని గుర్తు చెయ్యడానికి, చాయ్ కి కావల్సిన చాయపత్తా, చెక్కర, పాలను రేవంత్ రెడ్డికి కొరియర్ ద్వారా పంపాల్సిందిగా పిలుపునివ్వడం జరిగింది.కేసీఆర్ నాయకత్వం లో చిరు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు.అందులో భాగంగానే ఆశవర్కర్లకు,అంగన్వాడీ ఉద్యోగులకు, గ్రామ పంచాయితీ సిబ్బందికి, మున్సిపల్ కార్మికులకు, సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు, ఆర్పి లకు, హెూం గార్డ్ లకు జీతాలు పెంచారని అన్నారు.కానీ, మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి నట్టేట ముంచిందని విమర్శించారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పక్షాన మీ పోరాటానికి మద్దతుగా ఉంటామని హామి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న,బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోకిల మహేష్,మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య,అన్న తిరుపతి ,బొమ్మినేని సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ మోటార్ ధ్వంసం..



**-బాధ్యులపై చర్యలు తీసుకోవాలి...**
**జమ్మికుంట, డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని కోరపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో పీఎంకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ మోటార్ ను గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారు.పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి కోసమై పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోరుతోపాటు మోటార్ మంజూరు చేయించి స్కూల్ యాజమాన్యానికి అప్పగించడం జరిగింది. దీనిలో భాగంగా ఆదివారం గుర్తు తెలియని దుండగులు హైస్కూల్లో ఉన్న మోటార్ ను ధ్వంసం చేయడంతో పాటు సంబంధిత పైపును కట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సమ్మయ్య పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మోటార్ ను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదని కొంతమంది రాత్రి వేళలో పాఠశాల ఆవరణంలో కూర్చుని అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని చెప్పారు.విద్యుత్ మోటర్ ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి



**-లక్షెట్టిపేట సబ్ ఇన్స్పెక్టర్ సతీష్...**
**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)**రాత్రి తాగి బైకు నడపడం ,బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ ,బైకులను స్నేక్ డ్రైవింగ్ చెస్తూ,తోటి వారికీ ఇబ్బంది కలిగిస్తూ , అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై సతీష్ పేర్కొన్నారు. సోమవారం అయన పట్టణ, మండల ప్రజలకు డిసెంబర్ 31 రాత్రి ఎలా ఉండాలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డీజేలు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించిన వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సరం సందర్భంగ అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ, ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసు కావడంతో పాటు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నూతన సంత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమములో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటోలు పంపించిన, అసబ్య ఆడియోలు పంపిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలుంటాయ్యన్నారు. తమ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించబదుతుందన్నారు. తల్లి దండ్రులు మీమీ పిల్లలతో కలిసి కుటుంబ సమేతముగా ఇళ్లలోనే వేడుక జరుపుకోవాలన్నారు. క్షణికా ఆవేశంలో తాత్కాలిగా ఆనందం కోసం చేసిన చర్యల వలన ప్రమాదము జరిగినా, అది మీ కుటుంబంలో తీరని నష్టం, పిల్లల భవిష్యత్తు నాశనం కావడం జరుగుతుందన్నారు. హ్యాపీ న్యూ ఇయర్ పేరుతో అపరిచిత వ్యక్తులు పెట్టె లింకులను ఎట్టి పరిస్థితుల్లో ఎవరు ఓపెన్ చేయకూడదని, అలా ఓపెన్ చేస్తే మీ ఫోన్ హాక్ అయి సైబర్ ఫ్రాడ్ జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. మీ కుటుంబములో మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కొసం, అభివృద్ధికి ఉపయోగపడేలా, కొత్త ఆలోచనలతో, మంచి నిర్ణయాలతో మీ ఇల్లు, మీ గ్రామములలోని, పట్టణం లోని ప్రతి కుటుంబం ఈ నూతన సంత్సరములోనికి అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ న్నామన్నారు.

# దళిత బంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలి..



**-ప్రజావానిలో కలెక్టర్ కు సమితి...**
**జమ్మికుంట, డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**
దళిత బంధు రెండవ విడత నిధులు మంజూరు చేయాలని దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ సోమవారం కలెక్టర్ కు సమితి పత్రాన్ని అందజేశారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ కోరుతూ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం దళితబంధు సాధన సమితి హుజూరాబాద్ ఇంచార్జి కోలుగూరి సురేష్ మాట్లాడుతూ గత సంవత్సరం కాలం నుండి దళితబందు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ అనేక సార్లు జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నాం. అలాగే ఎంపీడీఓ లతో మొదలుకొని అధికారులను మరియు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కి సుమారుగా 10సార్లు కలసి దళితబందు వచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగిందని అన్నారు. ఇప్పటికి వరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దళితబందు పై స్పందించడం లేదు. రోడ్డెక్కి నిరసన కార్యక్రమలు చేస్తే బాధితులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో దళితుల అగ్రహా జలలకు గురికావడం తథ్యం అని ఇప్పటికే దళితులు ప్రభుత్వంపై అగ్రహాంతో ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే హుజురాబాద్ నియోజకవర్గంలో రెండవ విడత దళితబందు నిధులు మంజూరు చేసి దళితుల అభ్యున్నతికి తోడప్పడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అరుగ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రతి గ్రామానికి వెళ్లి ప్రభుత్వన్ని ఎండగట్టే దిశగా ముందుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ సభ్యులు కోలుగూరి సురేష్, ఇనుగాల బిక్షపతి, మహంకాళి రమేష్, సరిగోమ్ముల విజయ్, ఇల్లందుల రమేష్, రాము, కృపాకర్, మారాముళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం...




**శాయంపేట మనవార్త (డిసెంబర్ 30)**
హనుమకొండ జిల్లా శాయంపేట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1991-92 10వ, తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. చిన్నప్పుడు బోధించిన గురువులను గౌరవంగా సన్మానించారు. విద్యార్థులందరూ తమ పిల్లాపాపలతో సమ్మేళనానికి హాజరయ్యారు. ఆహ్లాదకరంగా పలకరించుకున్నారు. ఒక్కొక్కరు తమ జీవితాలలో జరిగిన మృదు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. జీవితంలో స్థిరపడిన విషయాలను గురువులకు, తమ తోటి సోదరీ, సోదరీమణులతో పరిచయం చేసుకున్నారు.

# ఘనంగా అయ్యప్ప పూజ...



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 30)**
మండల కేంద్రంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం చైర్మన్ గురుస్వామి సామల బిక్షపతి 26వ మాలాధారణ సందర్భంగా సోమవారం నార్కెలి అయ్యప్ప పూజను ఘనంగా నిర్వహించారు అయ్యప్ప స్వామి పూజను వేద వేదమంత్రాల మధ్య వినాయకుడు కుమారస్వామి లక్ష్మీదేవి అయ్యప్ప స్వామి అష్టోత్తరాలు శరణు ఘోషతో ఘనంగా నిర్వహించినారు అయ్యప్ప స్వామి భజనలతో స్వామియే శరణమయ్యప్ప అంటూ భక్తి పాటలతో ఘనంగా భజనలు నిర్వహించినారు అనంతరం స్వాములకు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు.ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు వినుకొండ రాజ్ కుమార్ పూజారి బుల్ల పెల్లి సదానందం కందగట్ల రమేష్ మార్త సుమన్ గట్టు కిషన్ గోరంట్ల ప్రశాంత్ కొప్పుల శ్రీధర్ రెడ్డి భాషని మల్లికార్జున్ బాలకృష్ణ లోకల్ బోయిన కుమారస్వామి కోమటి రవి కమల్ దోర్నాల రాజు బాబురావు ప్రభాకర్ రాజు హరీష్ శ్రీకాంత్ మాధవ చంటి మాజీ ఉపసర్పంచ్ డి సుమన్ మాజీ ఎంపీటీసీ వినుకొండ శంకరాచారి మామిడి నరేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కే టీ ఆర్ పరామర్శ....



**జమ్మికుంట, డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తండ్రి పాడి సాయినాథ్ రెడ్డి ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సోమవారం పరామర్శించారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తండ్రి పాడి సాయినాథ్ రెడ్డి ఇటీవల గుండెపోటుకు గురై హైదారాబాద్ లోని గచ్చిబౌలి ఏ ఐ జీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సాయినాథ్ రెడ్డి ని కే టీ ఆర్ పరమశ్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రతి ఒక్కరూ సమానత్వంతో మెలగాలి



**–తహసిల్దార్ సత్యనారాయణ...**

**శాయంపేట మనవార్త (డిసెంబర్ 30)** ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా సమానత్వంతో మెలగాలని తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ అన్నారు. మైలారం గ్రామంలోని దళిత కాలనీలో సోమవారం పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా తహసీల్దారు సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు.కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఎస్సై జక్కుల పరమేష్ ఎన్పీడీసీఎల్ ఏఈ చందూలాల్ ఏపీఎం శ్రీధర్ రెడ్డి ఆర్ ఐ రమేష్ సీసీ కేదారి కాలనీవాసులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట పోలీస్ వారి హెచ్చరిక..



**గంభీరావుపేట డిసెంబర్ 29 మన వార్త ప్రతినిధి**

మండల వ్యాప్తంగా డిసెంబర్ 31 వ తేదీన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.మద్యం సేవించి పట్టుబడితే శిక్షలు తప్పవు.మండల వ్యాప్తంగా డి.జే లు నిషేధం. నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు వినియెగిస్తే చర్యాలు తప్పవు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.మండల ప్రజలు పోలీస్ వారికి సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి.

# లక్ష్మీ శ్రీ విజను నేత్రాలయం సహకారంతో కంటి పరీక్షలు



**లక్షెట్టిపేట డిసెంబర్ 30 (మన వార్త రిపోర్టర్ మధు చారి)** లక్షెట్టిపేట మండలంలోని సోమవారం రోజున లక్షట్ పేట మున్సిపాలిటీ పరిధిలో ని ఇటిక్యాల ఎంపీపీ ఎస్ గవర్నమెంట్ స్కూల్లో శ్రీ శివ సాయి గణేష్ సేవ సమితి వారు పిల్లలకు లక్ష్మీ శ్రీ విజన్ లక్షెట్టిపేట డాక్టర్ రాజు గారిచే కంటి పరీక్షలు 43 మంది పిల్లలకు నిర్వహించారు దీంట్లో నలుగురు పిల్లలకు సైట్ వచ్చింది వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం సమితి అధ్యక్షులు పాటిబండ్ల శ్రీరామమూర్తి, ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నార్ల సుమతమ్మ, నరేందుల ప్రభాకర్, నరేందుల భీమన్న, తాటికొండ శ్రీనివాస్, పెట్టెం తిరుపతి, జైన శ్రీనివాస్ మరియు స్కూల్ ఉపాధ్యాయులు దీపక్ రాజ్ శాలిని సుభాషిని పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ని విష్కరించిన ఎంపిడిఓ



**కమలాపూర్ డిసెంబర్ 30 (మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** కమలాపూర్ మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయం లో మండల కేంద్రం లోని విశ్వభారతి హై స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్ ని ఎంపీడీవో గుండె బాబు , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మౌటం కుమారస్వామి , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మండల ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హై స్కూల్ కరస్పాండెంట్ ఇంజపురి మధుబాబు , ప్రిన్సిపల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి..



**–సిఐ వరంగంటి రవి...**

**జమ్మికుంట, డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**

నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని పట్టణ సీఐ వరంగంటి హెచ్చరించారు. వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. ట్రైబల్,రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, రోడ్లపై వెళ్లే వారిని ఇబ్బందికి గురిచేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు.రోడ్లు,బహిరంగ ప్రదేశాలలో డిజేలు, సౌండ్ సిస్టంలు వినియోగిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు.రోడ్లపై కేక్ కట్ చేయరాదని హెచ్చరించారు.

# జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన..



**హుజూరాబాద్, డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి ):** జనసముద్రం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను హుజురాబాద్ టౌన్ సిఐ జి తిరుమల్ ఆవిష్కరించారు.హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో జనసముద్రం న్యూస్ కరీంనగర్ సబ్ ఎడిటర్ పల్లె సతీష్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. సీఐ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు చందుపట్ల జనార్ధన్ ,బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కని సంజయ్, పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, బీసీ రాష్ట్ర కార్యదర్శి సందేల వెంకన్న , జనసముద్రం న్యూస్ రిపోర్టర్ మట్టెల సంపత్ ,రిపోర్టర్ ఇప్పకాయల సాగర్ పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష పోటీలు..



**ఇల్లందకుంట,డిసెంబర్30( మన వార్త ప్రతినిధి):**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలు మరియు కస్తూరిబా పాఠశాలలు, మోడల్ స్కూల్స్ విద్యార్థులకు ఇల్లంతకుంట మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష పోటీలు కే. మల్లారెడ్డి స్కూల్ అసిస్టెంట్ సోషల్ వంతడుపుల మరియు ఏ. మనోహర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఇల్లందకుంట ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ప్రతిభ పరీక్షలకు మండలంలోని ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారు. ప్రతిభా పరీక్షలలో జిల్లా పరిషత్ పాఠశాలల నుండి ప్రథమ స్థానం ఎం. నాగరాజు జడ్పీహెచ్ఎస్. ఇల్లంతకుంట,ద్వితీయ స్థానం ఓ. గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట,తృతీయ స్థానం సిహెచ్. అఖిలేశ్వర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట విద్యార్థులు కైవసం చేసుకున్నారు. కేజీబీవీ మరియు రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ప్రథమ స్థానం ఉప్పుల శ్రీ చక్ర కేజీబీవీ ఇల్లందకుంట పాఠశాల, ఎం. అనుదీప్ ద్వితీయ స్థానం టిఎస్ మోడల్ స్కూల్ టేకుర్తి కైవసం చేసుకుని జిల్లా ప్రతిభా పరీక్షలకు ఎంపికైనట్లు ఇల్లందకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులను సాధించి పాఠశాలకు మరియు వారి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోఠి ఈ ఎన్ టీ హాస్పిటల్ ముందు పీవైఎల్, పీఓడబ్ల్యూ ధర్నా




**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,డిసెంబర్ 30, మనవార్త.**

చెవి,ముక్కు,గొంతు హాస్పటల్ సమస్యలు పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పీవైఎల్)ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో సోమవారం కోఠిలోని ఈ ఎన్ టీ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు. వారం క్రితం రెండు సంఘాలు సర్వే నిర్వహించారు. ఆ సమస్యల పరిష్కారం కోసం సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి పీ వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎస్ ప్రదీప్,పీ ఓ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు డి. స్వరూప లు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతిష్టాత్మకమైన హాస్పిటల్ ఈ యన్ టీ హాస్పిటల్ అని, వైద్యం అద్భుతంగా అందుతుందనే నమ్మకంతో పేషెంట్లు వివిధ జిల్లాల నుంచి ఇక్కడికి వస్తారని వారు తెలిపారు. కానీ ఇక్కడ రోగుల సంఖ్య కనుగుణంగా ఓపి కౌంటర్లు లేకపోవడంతో భారీ క్యూలో ఉండాల్సి వస్తుందని వారు అన్నారు. ఓ.పి కోసం, డాక్టర్ కోసం, మందుల కోసం గంటల తరబడి లైన్లో నిలబడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 8.30 నుండి11.30 వరకే ఓ.పి ఉండడంతో తెల్లవారుజామునే పేషెంట్లు హాస్పిటల్ కి వచ్చి,ఆరు బయట చలిలో పడుకుంటున్నారని అన్నారు. అలాగే మందులు కూడా పూర్తి స్థాయిలో ఇవ్వకపోవడంతో, ఖరీదైన మందులన్నీ బయట కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందన్నారు. రోజు సుమారు 15 నుండి18 వందల మంది రోగులు రావడంతో రద్దీ తీవ్రంగా ఉంటుందని, పరిసరాల పరిశుభ్రత లేదన్నారు. మంచినీటి సౌకర్యం కూడా సరిగా లేదని వారు అన్నారు. పేషంట్ల సంఖ్య కనుగుణంగా డాక్టర్ పోస్టులు పెంచాలని, ఫార్మసీలో నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ పని చేసే 60 మంది సిబ్బందికి కనీస వేతనం11వేలు రూపాయలు మాత్రమే చెల్లించడం బాధాకరమన్నారు.వారి జీతాలు పెంచాలన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి హాస్పిటల్లో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సూపరిండెంట్ కి అందించారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీబాయి, వరలక్ష్మి, పీవైఎల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి బి.ఎస్ కృష్ణ, నాయకులు కిరణ్, భీమేష్, బంగారి శ్రీనివాస్, రాజు, వంకాయల సురేష్, సాయి, జాని, విశాలి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మండల స్థాయిలో సోషల్ టాలెంట్ టెస్ట్



**ఇల్లంతకుంట డిసెంబర్: 30 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

ఇల్లంతకుంట మండల వనరుల కేంద్రంలో సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారని.ఇల్లంతకుంట మండల స్థాయిలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు,కేజీబీవీ,మోడల్ స్కూల్,గురుకుల పాఠశాలలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులకు భావి భారత పౌరులను తీర్చిదిద్దడం లో సోషల్ స్టడీస్ ఆవశ్యకతను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం ప్రేమలత వివరించి సోషల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పాఠశాల విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాల పాఠశాల నుండి జి అనిత గాలిపల్లి,జి భావన,బి దయాసాగర్ గాలిపల్లి,రహీంఖాన్ పేట మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు సిహెచ్ శ్వేతా రెడ్డి,కే దివ్య,వి వర్షిణి,పాల్గొని అత్యుత్తమ మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులను జనవరి 4వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే సోషల్ టాలెంట్ టెస్ట్ కు పంపనున్నట్లు మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ టెస్టులో అత్యుత్తమ ప్రతిమ కనబరిచి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ను స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం ప్రేమలత చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి కే రాజకుమార్,సోషల్ ఫోరమ్ మండల బాధ్యులు పి అనిల్ కుమార్, కే రమేష్ మండలంలోని సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసు వారు ప్రజలతో సన్నిహితంగా మెలగాలిలి



**–ఖాజీపేట డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పుప్పాల తిరుమల్..**

**హసన్ పర్తి డిసెంబర్ 30(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం హసన్పర్తి పోలీస్ స్టేషన్ ను ఖాజీపేట డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తిరుమల్ తనిఖీ చేశారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఎసిపి కి పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకరు. ముందుగా ఎసిపి స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను ఎసిపి తిరుమల్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పరిశీంచారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖాజీపేట డివిజన్ తిరుమల్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని ప్రజల భద్రత మనందరి బాధ్యతని ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని తెలిపారు. చివరగా ఎసిపి చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ,ఇన్స్ స్పెక్టర్ వి.చేరాలు,ఎస్సైలు రవి,సిద్దయ్య తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి




**శాయంపేట మన వార్త (డిసెంబర్ 30)** డిసెంబర్ 31 వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని రూరల్ సీఐ పి. రంజిత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లోని తన ఛాంబర్ లో సోమవారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రిపుల్ రైడింగ్ కు అనుమతి లేదన్నారు. డిసెంబర్ 31 వేడుకలను పురస్కరించుకొని ప్రతి గ్రామంలో పోలీసులతో తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం మత్తులోనే తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో ప్రాణ నష్టం వాటిల్లుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉండాలని అన్నారు. యువకులు మద్యం సేవించి రోడ్లపై ఉండవద్దని హెచ్చరించారు. మద్యం సేవించి పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి...

**శాయంపేట మన వార్త (డిసెంబర్ 30)** పేకాట శిబిరంపై దాడి చేసి ఇద్దరు ని అదుపులోకి తీసుకున్న సంఘటన శాయంపేట మండల పరిధిలో జరిగింది. శాంపేట ఎస్సై పరమేష్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని మాందారిపేట శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శాయంపేట పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి ఇద్దరు వ్యక్తులను చెక్క రవికుమార్, ముక్కెర రంజిత్ అదుపులోకి తీసుకున్నారు.మరో ఇద్దరు వ్యక్తులు కుక్కల సుధాకర్, కొలగాని విష్ణు పరారీలో ఉన్నారని వారి నుండి 8100 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

## శాయంపేట ఎస్సై ని సన్మానించిన నాయకులు

**శాయంపేట మన వార్త (డిసెంబర్ 30)–** శాయంపేట ఎస్సైగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.సోమవార మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గజ్జి ఐలయ్య,బగ్గి రవి,మాజీ సర్పంచ్ దుబాసి కృష్ణమూర్తి, బగ్గి పైడి, పసుల ప్రవీణ్, తుడుం వెంకటేష్, సాంబరాజు పాల్గొన్నారు.

# తాగి బండి నడిపితే జైలుకే...




**వేములవాడ డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ పట్టణంలో నిరంతర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మంగళవారం కొనసాగుతాయని పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. మద్యం సేవించిన వారి పర్సెంటేజీల ఆధారంగా కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని, 31 డిసెంబర్ స్వేచ్ఛాయుత వాతావరణం లో సంతోషాల మధ్య జరుపుకోవాలని, ఎలాంటి గొడవలు సృష్టించరాదని, తాగి రోడ్ల మీదకి రావద్దని, తాగి వాహనం నడిపి ప్రమాదాలకు గురైతే కుటుంబాలు రోడ్డున పడతాయని, కేసులు నమోదయి కోర్టుల చుట్టూ తిరిగి జీవితాలను నాశనం చేసుకోవద్దని, తనిఖీ చేసే పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ. వీరప్రసాద్ హెచ్చరించారు.

# మద్యం పట్టివేత..

**జమ్మికుంట, డిసెంబర్ 30( మన వార్త ప్రతినిధి):**
అక్రమంగా అమ్ముతున్న మద్యన్ని సైజ్ చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీకి చెందిన అయిత రాజన్న (53) (బెల్ట్ షాపు) మద్యం దుకాణం పెట్టి అక్రమంగా మద్యం అమ్ముతుండగా సోదాలు నిర్వహించి రూ 5210 విలువ గల మద్యాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన ,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**–సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్....**

**రాజన్న సిరిసిల్ల డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహన, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరిగిందని,ఈ రోజు సాయంత్రం సిరిసిల్ల,వేములవాడ పట్టణాల్లో ఏర్పాటు చేసిన వాహన, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాల్గొని విధి నిర్వహణలో ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.

## శ్రీ మహలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంకు నూతన పాలక వర్గం



**కరీంనగర్ డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
స్థానిక జ్యోతినగర్లొని శ్రీ మహలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నూతన పాలక వర్గం అద్యక్షులు గా దేశ వేదం ను ఏకగ్రీవం గా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జగన్ మోహన్ రావు సోమవారము ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గడ్డం లింగన్న గౌడ్, పి అనంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఆర్ రామచందర్ రావు, సహాయ కార్యదర్శులుగా దేశ రఘు కుమార్, పి వెంకట్రములు, నిర్వహణ కార్యదర్శి గా జి పరంధములు, కోశాధికారి గా పి నారాయణ్ రెడ్డి, న్యాయ సలహా దారులుగా చక్రరాజ్ సుధీర్ కుమార్ లు నియమితులైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## కిడ్నీలు చెడిపోయి మంచానికే పరిమితమైన సమీర్ వైద్యానికి మనవంతు సహకారం అందిద్దాం




**–మా కొడుకుకి ప్రాణభిక్ష పెట్టండి అంటూ వేడుకుంటున్న నిరుపేద తల్లిదండ్రులు..**
**వేములవాడ డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
నిరుపేద కుటుంబానికి చెందిన నజుమా నజీర్ దంపతులు ఒకరు చికెన్ సెంటర్లో పనిచేస్తూ, మరొకరు బీడీలు చుట్టి వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అలాంటి నిరుపేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. వీరి కుమారుడు సమీర్ వేములవాడ పట్టణంలో తన బాల్యం నుంచి పేపర్, పాలు వేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు. ఇప్పుడు సమీరుకు లిరెండుకిడ్నీలు చెడిపోయి వైద్యం కోసం దాదాపు 12 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో కన్న తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నా రు సమీర్ వైద్యానికి మానవత్వంతో ప్రతి ఒక్కరం స్పందించి ఎవరికి తోచినంత వారు సాయం చేయడమే కాకుండా మన తోటిమిత్రులు కూడా తోచిన సాయం అందించేలా కృషి చేయాలని మీ మైవేములవాడ చారిటబుల్ ట్రస్ట్ తరపున కోరుతూ, ఆర్థిక సాయం అందించే దాతలు ట్రస్టు ఫోన్ పే/గూగుల్ పే నం.89855 88060 కు అందిస్తే ట్రస్టు ద్వారా కొంత కలిపి సమీర్ వైద్యానికి సహకారం అందిద్దాం.

## న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు విధించిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి....



**వేములవాడ డిసెంబర్ 30 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడజి నియోజకవర్గం ప్రజలకు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ముందుగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ. వేములవాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో డిసెంబర్ 31 వ తేదీన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.మద్యం సేవించి పట్టుబడితే శిక్షలు తప్పవని డి.జే లు నిషేధం. నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు వినియోగిస్తే చర్యాలు తప్పవని అని అన్నారు.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.మండల మరియు గ్రామాల ప్రజలు పోలీస్ వారికి సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి అన్నారు.వారి వెంట వేములవాడ టౌన్ సిఐ. వీరప్రసాద్, రూరల్ సిఐ. శ్రీనివాస్,ఎస్సై మారుతి, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు పాల్గొన్నారు.

# బాపు' ఫస్ట్ పోస్టర్ రిలీజ్...



కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ తన మూడవ ప్రొడక్షన్ ని అనౌన్స్ చేసింది, ఇది డార్క్ కామెడీ–డ్రామా, హ్యూమర్, ఎమోషన్స్ యూనిక్ బ్లెండ్ తో ప్రేక్షకులను అలరించనుంది.బ్రహ్మాజీ లీడ్ రోల్స్ లో ఒకరుగా నటిస్తున్న ఈ చిత్రానికి దయా దర్శకత్వం వహిస్తున్నారు. రాజు, సిహెచ్ భాను ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ కథలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.ఈరోజు హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి 'బాపు' ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. పోస్టర్‌లో హాయిగా డైనింగ్ చైర్‌లో కూర్చున్న ఓ తండ్రి చుట్టూ ఒక కుటుంబం గుమిగూడి, అతనికి ఇష్టమైన వంటకాలను వడ్డించడం కనిపిస్తోంది, ఫ్యామిలీ మెంబర్స్ డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో కనిపించడం ఆసక్తికరంగా వుంది.బాపు నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో ఓ వ్యవసాయ కుటుంబం యొక్క ఎమోషనల్ జర్నీగా వుంటుంది. ఓ కుటుంబ సభ్యుడు ఇతరుల మనుగడ కోసం తమ జీవితాన్ని త్యాగం చేయవలసి వచ్చినప్పుడు ఫ్యామిలీ డైనమిక్స్ ఎలా మారుతుందో డార్క్ కామెడీ, హ్యూమర్, ఎమోషనల్ గా హత్తుకునే నెరేటివ్ తో సినిమా ఉండబోతోంది.కొంత గ్యాప్ తర్వాత బ్రహ్మాజీ లీడ్ రోల్ లో నటించడంతో 'బాపు'పై ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. బ్రహ్మాజీతో పాటు ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, అవసరాల శ్రీనివాస్ వంటి అనుభవజ్ఞులైన నటులను కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ మంచి ఎమోషనల్ ఇంపాక్ట్ తో ఉంటుంది.